క్లుప్తంగా

ఆవోపా రాష్ట్ర కమిటీలో డోన్ వాసులు

డోన్ టౌన్ : ఆవోపా రాష్ట్ర నూతన కార్యవర్గంలో పట్టణవాసులకు చోటు దక్కింది. రాష్ట్ర కార్యదర్శిగా శివపురం నాగరాజు, రీజినల్ ఉపాధ్యక్షుడిగా దుర్గం అంబికేశ్వర్‌శెట్టి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 7న గుంటూరులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన అధ్యక్షులుగా గుంటూరుకు చెందిన రాంబాబును ఎన్నుకున్నారు. ఈయన ఆధ్వర్యంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని డోన్ ఆవోపా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాకం కృష్ణకిషోర్, జోన్నలగడ్డ శ్రీనివాసుల శెట్టి, కోశాధికారి శేగు సుదర్శన్‌రావు తెలిపారు. నాగరాజు,అంబికేశ్వర్‌శెట్టికి డోన్ నాయకులు, ఆర్య వైశ్య సంఘీయులు అభినందనలు తెలిపారు.

వాహనాల తనిఖీ

సంజామల: మండల పరిధిలోని నొస్సం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద ఎస్ఐ రమేష్ రెడ్డి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సరైన రికార్డులు లేని 20 వాహనచోదకులకు జరిమానా విధించారు.

60 మద్యం బాటిళ్లు స్వాధీనం

మండల పరిధిలోని అక్కంపల్లెలో ఓ వ్యక్తి నుంచి 60 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు. శివరామిరెడ్డి ఇంటి వద్ద మద్యం బాటిళ్లను విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో దాడులు చేశామన్నారు. అతని నుంచి 60 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మహిళా కౌన్సిలర్లు

డోన్ టౌన్ : పేదల ఆర్థికాభివృద్ధికి అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళా కౌన్సిలర్లు ప్రజలను కోరారు. పట్టణంలోని 4,5 వార్డుల్లో శుక్రవారం మహిళా కౌన్సిలర్లు ఇంతియాజ్ కాలేషా, మౌలాబీ, కురుకుంద పద్మావతి, మిట్టా ఉమామహేశ్వరి, శ్రీలక్ష్మీ, బోయ కళావతి, సుకన్య, పాలుట్ల రఘురాం మీనాక్షి, బోయ కళావతి, వెంకటేశ్వరమ్మ, బోయ సుమలత, ఫాతీమాబీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వెయ్యారని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి, కౌన్సిలర్ కటికె వేణు,నాయకులు వంశీ పాల్గొన్నారు.

వైభవంగా జ్యోతి మహోత్సవాలు

బేతంచెర్ల: మండల ప్రజల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న చౌడేశ్వరీదేవి తిరునాల సందర్భంగా గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు నిర్వహించిన జ్యోతి మహోత్సవాలు వైభవంగా జరిగాయి. సుంకులా పరమేశ్వరీ ఆలయం నుంచి మేళతాలాలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య జ్యోతుల ఊరేగింపు చౌడేశ్వరీ దేవి ఆలయం వరకు సాగింది. మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గౌరి హుస్సేన్ రెడ్డి, మల్లు సుబ్బారెడ్డి, రామస్వామి, శేఖర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, శంకరయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కవాతు

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని రామకృష్ణాపురం, పలుకూరు, గోవిందిన్నె గ్రామాల్లో శుక్రవారం నందవర్గం ఎస్ఐ తిరుపాల్, బీఎస్ఎస్ ఎస్ఐ ప్రవీణ్, ఆర్మీ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపాల్ మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా ఓటర్లలో చైతన్యం కల్పిస్తున్నామన్నారు.

వలంటీర్ల రాజీనామా

కోవెలకుంట్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తూ కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు, సౌదరదిన్నె, కోవెలకుంట్ల -2 గ్రామ సచివాలయాలకు సంబంధించి 26 మంది వలంటీర్లు శుక్రవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. కంపమల్ల, భీమునిపాడు గ్రామాలకు చెందిన 20 మంది, అమడాలలో నలుగురు, కోవెలకుంట్లలో ఇద్దరు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదున్నీసాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండడంతో స్వచ్ఛందగా రాజీనామా చేశామన్నారు. ఇకపై వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

బేతంచెర్ల: మండల పరిధిలోని గూటుపల్లె గ్రామానికి చెందిన 12 మంది వలంటీర్లు గీతా రాణి, మాలినీ, గోపాల్, మదన గోపాల్, వెంకటరమణ, మల్లికార్జున, గోపాల్, అంజలి, గోకారమ్మ, అయేషా, నసీరున్, మహేశ్వరీ లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ రవి ప్రసాద్‌కు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సొంత గ్రామంలోనే సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపునకు తమవంతు కృషి చేస్తామన్నారు.

ఏళ్లనాటి సమస్యలు పరిష్కరించాం

- డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాం
- ప్రతి పల్లెకూ మౌలిక వసతులు కల్పించాం
- కుగ్రామాలకు సైతం రోడ్లు వేయించాం
- అయినా టీడీపీ నాయకులకు మాత్రం కనిపించదు
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన

ప్యాపిలి: ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రూ. 3 వేల కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులు చేశామని, డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గత టీడీపీ పాలకుల నిర్లక్ష్యం మూలంగా నెలకొన్న ఏళ్లనాటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపామని స్పష్టం చేశారు. మండల కేంద్రం ప్యాపిలిలో శుక్రవారం మంత్రి బుగ్గన పాదయాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలతో మమేకమయ్యారు. ప్రజలను పలుకరిస్తూ... అభివాదం చేస్తూ ముందుకు సాగారు. డోన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు వివరించారు. తాగు, సాగునీటి సౌకర్యం, విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో శాశ్వత అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేశామని, కాబట్టే నేరుగా ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నామని తెలిపారు. తాను చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లినా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పట్టణాలతోపాటు ప్రతి పల్లెకు మౌలిక వసతులు కల్పించామని, కుగ్రామాలకు సైతం రోడ్లు వేయించామని గుర్తు చేశారు. అయినా టీడీపీ నాయకులకు మాత్రం ఈ అభివృద్ధి పనులు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ఏళ్లతరబడి ప్రాతినిధ్యం వహించిన టీడీపీ నాయకులు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలని నిలదీశారు. తాము ఈ అభివృద్ధి చేశామని చెప్పుకోలేని తెలుగు తమ్ముళ్లు తనపై విమర్శలు గుప్పించడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మరో మారు మాటలతో మభ్యపెట్టేందుకు వస్తున్న టీడీపీ నాయకులకు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. టీడీపీ పాలనలో వారు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రజలు నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చనేతల మాయమాటలు నమ్మొద్దని, ప్రజల వద్దకే పాలన సాగించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి బుగ్గన కోరారు. కార్యక్రమంలో స్టేట్ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు దిలీప్ చక్రవర్తి, బోరెడ్డి రాము, రామచంద్రారెడ్డి, రాజా మురళీకృష్ణ, శ్రీనివాసరెడ్డి, పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, భూశెట్టి చిన్న సుంకయ్య, కొండయ్య రజనీ రెడ్డి, పర్వతం సోదరులు, గండికోట చిన్నరామాంజనేయులు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

సొంతూరుకు రోడ్డు వేయించని 'కోట్ల' నాపై విమర్శలా?

మండల కేంద్రం ప్యాపిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి చేస్తున్న విమర్శలపై ఘాటుగా స్పందించారు. డోన్ నియోజకర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని రాజకీయ విమర్శకులు సైతం హర్షిస్తుంటే కోట్లకు మాత్రం కనిపించకపోవడం విచారకరమన్నారు. కనీసం సొంతూరు లద్దగిరికి రోడ్డు కూడా వేయించని కోట్ల తనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. గతంలో డోన్‌కు ప్రాతినిధ్యం వహించినప్పుడు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 15 సంవత్సరాల క్రితం డోన్‌ను విడిచిపెట్టి పోయిన కోట్ల గత్యంతరం లేకే ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నారని మంత్రి విమర్శించారు. తనపై 'కోట్ల' పసలేని విమర్శలు చేస్తూ తనస్థాయిని తానే తగ్గించుకుంటున్నారని, ఇప్పటికైనా హుందాగా వ్యవహరించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

హారతి పట్టి... తిలకం దిద్ది

- మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన మహిళలు



మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి హారతి ఇస్తున్న మహిళ

మండల కేంద్రం ప్యాపిలిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతి పట్టి.. తిలకందిద్ది స్వాగతించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మంత్రిపై పూల వర్షం కురిపించారు. స్థానిక కొత్త బస్టాండ్ వద్ద మంత్రికి క్రేన్ సాయంతో యువత గజమాలతో ఘనస్వాగతం పలికారు. శ్రీరామ టాకీస్, నడిమిగేరి, నేసేపేట, బీసీ కాలనీ, హుసేనాపురం వీధి వరకు సాగిన మంత్రి పాదయాత్రకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. మంత్రి ప్రచారం చేసిన కాలనీలు జనంతో కిక్కిరిసిపోయాయి.



మంత్రి బుగ్గనకు తిలకం దిద్దుతున్న బాలిక

ప్రజల వద్దకే పాలన అందించిన జగన్‌కు మద్దతు ఇవ్వండి



కోటపేట కాలనీలో ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

బేతంచెర్ల: గ్రామ సచివాలయాలు ఏర్పాటు ప్రజల వద్దకే పాలన అందించిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిఒక్కరూ మద్దతు తెలుపాలని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని కోటపేట కాలనీల్లో నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా హుసేన్, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ, కౌన్సిలర్లు ఇబ్రహీమ్, చింతల నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అర్జున్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల పాలనలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు నారాయణ, వైఎస్సార్‌సీపీ మండల, పట్టణ కన్వీనర్ ఖాజా, నాయకులు గూని నాగరాజు, మధు సూధన్‌రెడ్డి, శేఖరయ్య,నాగేశ్వర రావు, సలీం, డక్కి శేఖర్, హరి, సంధానీ బాషా, మన్సూర్, సయ్యద్, మౌలాలీ, శరత్, మల్లీ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో

కొలిమిగుండ్ల(అవుకు): అవుకు మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి తెలిపారు. రామవరం, శివవరం, మెట్టుపల్లె, ఓబుళాపురం, శింగనపల్లె గ్రామాల్లో రోడ్‌షో, ఎన్నికల ప్రచారం చేస్తారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలి

- జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని, మరోమారు జగనన్నను సీఎం చేయాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం మీర్జాపురంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం అందేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారన్నారు. టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పనితీరు, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వలంటీర్ల పనితీరుకు ఎంత వ్యత్యాసం ఉందో అవ్వాతాతలకు బాగా తెలుసన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గురివ్రెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రమణయ్య, నాయకులు గువ్వల సంజీవరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నాగమల్లేశ్వరరెడ్డి, నరేంద్ర,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

పది రోజుల క్రితం టీడీపీలో చేరిన మీర్జాపురం గ్రామానికి చెందిన నాలుగు కుటుంబాలు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఇటీవలనే టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధనరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన మొట్టె కంబగిరిరాజు, కంబగిరి రాముడు,అమడాల నరసింహుడు, రామచంద్రుడు పది రోజుల వ్యవధిలోని తిరిగి వైఎస్సార్‌సీపీలోకి వచ్చారు. జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి వారికి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు.

కౌన్సిలర్ శరత్‌బాబు మృతి



శరత్‌బాబుకు నివాళులర్పిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ : వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారంలో మొన్నటి వరకు ఎంతో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి మృతి చెందడం బాధాకరమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో గురువారం మృతి చెందిన 22వ వార్డు కౌన్సిలర్ శరత్ బాబు(40) మృత దేహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. భార్య సువర్ణ, కుటుంబ సభ్యులను మంత్రి బుగ్గన ఓదార్చి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. శరత్‌బాబు పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని మంత్రి గుర్తు చేశారు. మృతునికి నివాళులర్పించిన వారిలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టుపసాద్, మండల, పట్టణ అధ్యక్షులు కురుకుంద హరి, ఆర్ఈ రాజవర్దన్, కౌన్సిలర్లు ఉన్నారు.

మంత్రి బుగ్గనను విమర్శించే అర్హత లేదు !



మాట్లాడుతున్న సప్తశైల రాజేష్

డోన్: కనీస నైతిక విలువలు లేని టీడీపీ నాయకులు మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డిని విమర్శించే అర్హత లేదని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, కౌన్సిలర్ దినేష్‌గౌడ్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు ఆర్ఈ రాజవర్దన్ హెచ్చరించారు. శుక్రవారం మంత్రి స్వగృహంలో వారు మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా చెప్పుకుంటున్న వలసల రామకృష్ణ రాష్ట్రంలో ఎన్ని పార్టీలు ఉంటే అన్నింటిలోకి వలసపోతూ చరిత్ర సృష్టించారన్నారు. బత్తాలు తీసుకొని పార్టీలకు ప్రచారం చేసే నైతిక విలువలు లేని వ్యక్తి ఆయన అని విమర్శించారు. రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద దొంగ డాక్యుమెంట్లు, దొంగ రిజిస్ట్రేషన్‌లు చేస్తూ జనసేన ముసుగు కప్పుకొన్న దోపిడీదారుడు ఆలా మోహన్ రెడ్డి అని వారు ధ్వజమెత్తారు. ఇలాంటి వ్యక్తులు మంత్రి పేరు ఎత్తడానికి కూడా అర్హత లేదని, ఇలాగే వాగితే ప్రజల తిరుగుబాటు చవిచూస్తారని హెచ్చరిచారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మిట్టా రవికుమార్, మేకల నాగరాజు, డీలర్ సుంకన్న, గేట్‌పైన రాజు, వడ్డె రంగస్వామి, బోయ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోలుకోలేక ఇద్దరు రైతులు మృతి

బేతంచెర్ల: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మండల పరిధిలోని ఎం.పేండేకల్లు, యంబాయి గ్రామాలకు చెందిన ఇద్దరు రైతులు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందినట్లు ఏఎస్ఐ ఖలీముల్లాబేగ్, హెడ్ కానిస్టేబుల్ మాసుంబాషా శుక్రవారం తెలిపారు. ఎం. పేండేకల్లు గ్రామానికి చెందిన చెవిటి చిన్నపుల్లయ్య (37)తనకున్న 1.29 ఎకరాలతో పాటు నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. దాదాపు రూ. 8 లక్షల అప్పులు చేశాడు. ఈనెల 17న పొలంలోనే పురుగుల మందుతాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు బేతంచెర్ల ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. భార్య దస్తగిరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. అలాగే యంబాయికి చెందిన పశువుల చిన్న తిమ్మయ్య తనకున్న ఉన్న ఎకరం పొలంతో పాటు మరో ఎకర కౌలుకు తీసుకొని ఉల్లి, మొక్కజొన్న పంటలు సాగు చేశాడు. దాదాపు రూ. 2లక్షల అప్పులు చేశాడు. అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక 16న రాత్రి పొలం వద్దే పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా కోలుకోలేక గురువారం మృతి చెందాడు. భార్య లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు



ప్రచారంలో పాల్గొన్న చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి

కొలిమిగుండ్ల(అవుకు): మండల కేంద్రం అవుకులో చల్లా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగుతుంది. శుక్రవారం వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ చల్లా రఘునాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతికుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పాలన

- ఎంపీ పోచా, ఎమ్మెల్యే కాటసాని



రోడ్డు షోలో మాట్లాడుతున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి

బనగానపల్లె రూరల్ : పేదల కష్టాలు తెలిసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, వారి ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించారని ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. పేదల ఆర్థిక బలోపేతానికి తోడ్పాటు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మండలంలోని వెంకటాపురం, పండ్లాపురం, విఠలాపురం, అప్పలాపురం, మిట్టపల్లె గ్రామాల్లో ఎంపీ, ఎమ్మెల్యే రామిరెడ్డి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం అమలుతో పాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.25లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎన్నో జాతీయ రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ నుంచి ఆత్మకూరు, వెలుగోడు, నంద్యాల జమ్మలమడుగు మీదుగా బెంగళూరుకు జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నట్లు తెలిపారు.

సంక్షేమం పథకాల అమలుతో శ్రీలంక అవుతుందన్న టీడీపీ నాయకులు

సీఎం వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక, పాకిస్తాన్ అవుతుందన్న చంద్రబాబు నాయుడు... ఇప్పుడు అధికారం కోసం మేము కూడా సంక్షేమ పథకాలను అమలు చేస్తామంటూ పేర్కొనడంపై ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికల్లోనూ చంద్రబాబునాయుడు అధికారం కోసం అనేక హామీలు గుప్పించి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మళ్లీ మాయమాటలతో మభ్యపెడుతున్నారని, ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామోహన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల వైఎస్సార్‌సీపీ ప్రచార జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలారెడ్డి, ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, టి. శ్రీనివాసరెడ్డి, టి .రామేశ్వరరెడ్డి, నడిపి వెంకటరెడ్డి, దామోదర్‌రెడ్డి, సర్పంచ్ టీ హరిత, ఎంపీటీ నాగేశ్వరమ్మ, డి శ్రీనివాసరెడ్డి, కె.రామ్మోహన్ రెడ్డి, తులసిశ్వరరెడ్డి, పి శ్రీనివాసరెడ్డి, పండ్లాపురం రామిరెడ్డి, రవీంద్రరెడ్డి, చక్రపాణిరెడ్డి, వీరారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపంరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కాటసాని రామకృష్ణారెడ్డి, ఎం దస్తగిరిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చంద్రోశేఖర్‌రెడ్డి, చిన్న వెంకటసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

డోన్ రూరల్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి కుమారుడు బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని చనుగొండ్ల, ఇందిరాంపల్లి గ్రామాలలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుగ్గన అర్జున్‌రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు వైఎస్సార్‌సీపీ శ్రేణులు గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అర్జున్ రెడ్డి ఇంటింటికీ తిరిగి మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. రూ.3,500కోట్లతో డోన్‌ను మోడల నియోజకవర్గంగా తీర్చిదిద్దారన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, చనుగొండ్ల సర్పంచ్ కేశవ రామయ్య, ఎంపీటీసీ మద్దిలేటి నాయుడు, మాజీ సర్పంచ్‌లు వెంకోబరావు, దేంవేంద్ర, వైస్ సర్పంచ్ షేక్షావలి, చనుగొండ్ల నాయకులు దాదాబాషా, బెలగంటి గోపాల్, పుల్లాసి వెంకటేష్, మల్యాల గోవింద్, లక్ష్మణస్వామి, అల్లీపీరా, హరిచంద్ర, కోనేటి చెన్నకేశవులు, ఆదినారాయణ, ఇందిరాంపల్లి నాయకులు సుధాకర్, నాగేషు, చంద్రాంపల్లి, కొట్టం తిప్పయ్య, కున్నూరు గోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి


వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు అండగా నిలవండి



ప్రచారం చేస్తున్న కాటసాని సతీమణి జయమ్మ

కొలిమిగుండ్ల: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డికి అండగా నిలువాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ప్రజలను కోరారు. మండల పరిధిలోని కనకాద్రిపల్లెలో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ దస్తగిరి, సూరపురెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కపిరాజు, సుబ్బయ్య, మాజీ ఎంపీపీ రామాంజనేయులు, కొలిమిగుండ్ల సర్పంచ్ శివరాముడు, ఎంపీటీసీ సభ్యుడు వెంకట రమణ, పేరం సూర్యనారాయణరెడ్డి,పోరెడ్డి మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి రావాలి



ఫాతెహాలు సమర్పిస్తున్న కాటసాని ఓబుళరెడ్డి

కోవెలకుంట్ల: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని కోరుకుంటూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, యువనేత కాటసాని ఓబుళరెడ్డి శుక్రవారం రేవనూరు దర్గాను దర్శించుకున్నారు. ఉసేన్ స్వామికి పూలచాదరణ సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సీఎం వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి రెండవ సారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయాలని, వైఎస్సార్‌సీపీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఫాతెహాలు సమర్పించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు హరినాథరెడ్డి, అల్లీఉసేన్, వలి, అనిల్ పాల్గొన్నారు.

మౌలాలిస్వామి దర్గాలో ప్రార్థనలు

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచాబ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలువాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే తనయుడు కాటసాని ఓబులరెడ్డి, సతీమణి మేధాశ్రీరెడ్డి రవ్వల కొండపై ఉన్న మౌలాలిస్వామి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్వామివారికి ఫాతెహాలు సమర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఈసారి యల్లయ్య, అబ్బాస్ హుస్సేన్, మూర్తుజాహుస్సేన్, హాజీ హుస్సేన్, సాబ్‌జాన్‌అలి, మహేది హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చులో ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకోవాలి

డోన్ టౌన్ : సార్వత్రిక ఎన్నికలల్లో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేస్తున్న ప్రతి ఖర్చును తప్పకుండా పరిగణనలోకి తీసుకోని సంబంధిత అభ్యర్థి ఖాతాలో రాయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు కిరణ్ అశోకన్ ఆదేశించారు. డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె నియోజకవర్గాల ఎన్నికల పరిశీలకుడైన కిరణ్ అశోకన్ శుక్రవారం డోన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీడియో, గణాంక సర్వే టీం, వీడియో విజిలెన్స్ టీం సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఎన్నికల ఖర్చులు లెక్కించే విధానంపై అవగాహన కల్పించారు. ఇంత వరకు ఆ బృందాలు తయారు చేసిన రికార్డులను పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఉన్న స్ట్రాంగ్ రూంలను పరిశీలించి భద్రతల గురించి ఎన్నికల రిటరింగ్ అధికారి డోన్ ఆర్డీఓ మహేశ్వరరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల తహసీల్దార్‌లు మాధవకృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జీవన్ చంద్రశేఖర్, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు రవికుమార్, సుంకన్న, సీనియర్ ఆడిటర్ సంతోష్ తదితరులు ఉన్నారు.